కొత్త చట్టాలు రావాలి

అప్పుడే బ్యాంకుల దీర్ఘకాలిక సవాళ్లకు పరిష్కారం

సైబర్ నేరాల నియంత్రణకు కేసీఆర్ హయాంలో పటిష్ఠ చర్యలు

కేంద్ర బడ్జెట్‌పై చర్చలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): బ్యాంకింగ్ చట్టాల సవరణతో పలు దీర్ఘకాలిక సవాళ్లకు పరిష్కారం లభిస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అభిప్రాయపడ్డారు. కేంద్ర బడ్జెట్‌పై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగిస్తూ.. బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు-2024ను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించారు. గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాలకు ఆర్థిక సేవలను విస్తరించడంలో ఈ బిల్లు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

సైబర్ దాడులు ఆందోళనకరం

బ్యాంకింగ్ రంగానికి సైబర్ దాడుల ముప్పు విపరీతంగా పెరగడంపై ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. 2020-24 మధ్య దేశవ్యాప్తంగా 5.82 లక్షలకుపైగా సైబర్ మోసాలు జరిగాయని, ఫలితంగా రూ.3,207 కోట్ల నష్టం వాటిల్లిందని, ఒక్క 2023-24లోనే 2.92 లక్షల సైబర్ మోసాలతో రూ.2,054 కోట్లకుపైగా నష్టం జరిగిందని వివరించారు. ఈ మోసాలను అరికట్టాలంటే బలమైన సైబర్ భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. అధునాతన సైబర్ భద్రతా వ్యవస్థల ఏర్పాటుకు పెట్టుబడి పెట్టేలా బ్యాంకులను ఆదేశించాలని, సురక్షిత బ్యాంకింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు దేశంలో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

కేసీఆర్ హయాంలో విప్లవాత్మక చర్యలు

సైబర్ నేరాల అడ్డుకట్టకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పలు వినూత్న చర్యలు చేపట్టారని ఎంపీ గుర్తుచేశారు. సుపరిపాలనతో రాష్ట్రంలోని అన్ని రంగాలను ప్రగతి బాట పట్టించిన కేసీఆర్.. వ్యవసాయ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు, విద్యుత్తు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారని, రైతు బంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టి అన్నదాతలకు గొప్ప మేలు చేశారన్నారు.

టారిఫ్‌లతో ఫార్మా కుదేలు

- అమెరికా సుంకాలు ఆందోళనకరం
- దేశీయ ఔషధ ఎగుమతుల్లో అగ్రరాజ్యం వాటా 31 శాతం
- మరింత ప్రియంకానున్న మందులు
- టారిఫ్ ప్రతిపాదనతో తగ్గనున్న విదేశీ మారకం
- రాజ్యసభలో ఎంపీ పార్థసారథిరెడ్డి

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): భారత ఫార్మా రంగంపై అమెరికా విధించనున్న సుంకాలపై బీఆర్ఎస్ ఎంపీ బండి పార్థసారథిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన టారిఫ్‌లు ఎప్పుడైనా అమల్లోకి రావచ్చని, ఇది మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. 30 లక్షలకుపైగా భారతీయుల ఉద్యోగ భద్రతకు దీనివల్ల ముప్పు వాటిల్లుతుందన్న ఆవేదనను వెలిబుచ్చారు. రాజ్యసభలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'గత ఏడాది అమెరికాకు భారత్ నుంచి సుమారు 9 బిలియన్ డాలర్ల విలువైన (రూ.74,000 కోట్లు) ఔషధ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. ముమ్మందు ఈ ఎగుమతులు మరింతగా పెరుగుతాయి. ఇలాంటి సమయంలో పన్నుల పెంపు ఆందోళన కలిగించే అంశమే' అని పేర్కొన్నారు. భారత ఔషధ ఎగుమతుల్లో అమెరికా వాటా సుమారు 31 శాతంగా ఉన్నదని చెప్పారు. సుంకాలతో భారత ఔషధాలు అమెరికా మార్కెట్‌లో మరింత ఖరీదవుతాయని, ఎగుమతులు పడిపోవచ్చని వివరించారు. ప్రత్యేకించి జనరిక్ మెడిసిన్స్ లాభదాయకత పోవచ్చని తెలిపారు. అమెరికా టారిఫ్ ప్రతిపాదనల వల్ల భారత్‌కు విదేశీ మారకద్రవ్య ఆదాయం తగ్గిపోవచ్చని.. తయారీ, పరిశోధన, పంపిణీలో లక్షల మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం కూడా ఉన్నదని హెచ్చరించారు. కాబట్టి దీన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన కొన్ని పరిష్కార మార్గాలను కూడా ఆయన కేంద్రానికి సూచించారు.

- అమెరికాకు ఔషధ ఉత్పత్తుల ఎగుమతి ప్రాముఖ్యతను వివరిస్తూ, పరస్పర సుంకాల వల్ల నష్టాలను తెలపాలి.
- అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి.
- అమెరికా-భారత వాణిజ్య విధాన సమాఖ్యను పునఃసమీక్షించి, సుంకాల వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభావవంతమైన మార్గాలను కనుగొనాలి.
- ఔషధ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలవాలి. ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు, పన్ను మినహాయింపులు, ఇతర ప్రయోజనాలు కల్పించాలి.
- పరిశ్రమలో వ్యూహాల రూపకల్పనకు, పరిశోధనాభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరం. ఆటోమేషన్‌కు, వ్యయ నియంత్రణ చర్యలకు కృషి జరగాలి.
- ప్రపంచ స్థాయిలో భారత ఔషధ పరిశ్రమకు మరింత గుర్తింపు వచ్చేందుకు కావాల్సిన అన్ని సహకారాలను కేంద్ర ప్రభుత్వం అందివ్వాలి.

విమానయానంలోకి కొత్తగా 3 సంస్థలు

న్యూఢిల్లీ, మార్చి 26: ఒకవైపు ఆర్థిక నష్టాలతో కాలం వెళ్లదీస్తున్న విమానయాన సంస్థలు..మరోవైపు కొత్తగా ఈ రంగంలోకి ప్రవేశించడానికి ఉవ్విళ్లూరుతున్నాయి మరో మూడు సంస్థలు. దేశీయ విమాన యాన రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఈ ఏడాది కొత్తగా శంఖ్ ఎయిర్, ఎయిర్ కేరళ, అల్‌హింద్ ఎయిర్‌లు తమ విమాన సర్వీసులను ప్రారంభించబోతున్నాయి. వీటికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి నిరభ్యంతర ధ్రువ పత్రాలు (ఎన్‌ఓసీలు) మంజూరయ్యాయి. కానీ డైరక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికేట్‌ల కోసం వేచి చూస్తున్నాయి. ఈ సర్టిఫికేట్ జారీ అయిన వెంటనే విమాన సర్వీసులు ప్రారంభించనున్నాయి.

అమెజాన్ ఫ్రెష్ సేవల విస్తరణ

న్యూఢిల్లీ, మార్చి 26: ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్..తన ఫ్రెష్ సర్వీసులను మరో 40 నగరాలకు విస్తరించింది. దీంతో దేశీయంగా 170 నగరాల్లో ఫ్రెష్ సేవలు అందించినట్లు అయిందని పేర్కొంది. బుకింగ్ చేసుకున్న రోజునే కిరాణా వస్తువులను అందించాలనే ఉద్దేశంతో అమెజాన్ గతంలో ఈ ఫ్రెష్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ సేవలు 130 నగరాల్లో అందుబాటులో ఉండగా, తాజాగా మరో 40 నగరాలు కలుపుకొని 170కి విస్తరించినట్లు పేర్కొంది.

అమెరికాకు.. జీ హుజూర్

డిజిటల్ ట్యాక్స్ రద్దు.. ఏప్రిల్ 1 నుంచే అమలు

గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం

- ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న మోదీ సర్కారు
- ఖజానా ఆదాయానికి వేల కోట్ల రూపాయల్లో గండి



న్యూఢిల్లీ, మార్చి 26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నది సాధిస్తున్నారు. ఇతర దేశాల సంగతెలా ఉన్నా.. భారత్ మాత్రం ట్రంప్ ఆంక్షలకు తలొగ్గింది. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు ఉంటాయంటూ అగ్రరాజ్యాధినేత చేసిన హెచ్చరికలకు మోదీ సర్కారు బాగానే భయపడిపోతున్నది మరి. అమెరికా వస్తూత్పత్తులపై ఇప్పటికే దిగుమతి సుంకాలను మినహాయించడం లేదా తగ్గిస్తూ వచ్చిన కేంద్రం.. ఇప్పుడు అక్కడి టెక్ కంపెనీలకూ భారీ లాభాల్ని కట్టబెడుతూ డిజిటల్ ట్యాక్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి 'గూగుల్ ట్యాక్స్'గా పాపులరైన ఈ డిజిటల్ ట్యాక్స్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పేశారు.

వేల కోట్లలో నష్టం

2016 జూన్ 1న ఆన్‌లైన్ అడ్వర్టైజింగ్‌పై డిజిటల్ ట్యాక్స్ లేదా లెవలింగ్ ఫీ, ఈక్వలైజేషన్ లేవీని కేంద్రం తీసుకొచ్చింది. అంతేగాక 2020లో ఈ పన్ను పరిధిని మరింతగా విస్తరించింది. దేశీయంగా ఎలాంటి కార్యకలాపాలు లేకున్నా భారతీయ వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని దక్కించుకుంటున్న గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర విదేశీ డిజిటల్ సంస్థలే లక్ష్యంగా 6 శాతం పన్నును విధించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనే దీనిద్వారా కేంద్రానికి దాదాపు రూ.3,343 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ట్రంప్ సర్కారు తమ దేశ టెక్నాలజీ సంస్థలపై అడ్డగోలుగా భారత్ పన్నులు వేస్తోందని మండిపడుతున్నది. ప్రతీకార సుంకాల హెచ్చరికల సందర్భంగా ఈ విషయాన్ని నొక్కిచెప్పింది కూడా. ఈ నేపథ్యంలో ఆర్థిక బిల్లు 2025కి చేసిన 59 సవరణల్లో ఈ డిజిటల్ ట్యాక్స్‌ను ఎత్తివేస్తున్నట్టు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగగా, వచ్చే నెల మొదలు ఈ పన్నుకు బ్రేక్ పడనున్నది. ఇదే జరిగితే గూగుల్, మెటా, ఎక్స్, అమెజాన్ వంటి అమెరికా సంస్థలకు వేల కోట్ల రూపాయలు అప్పనంగా మిగిలినట్టే. ఇదే సమయంలో ఖజానా ఆదాయానికీ గండి పడ్డట్టే. నిజానికి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. గత ఏడాదే ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం లెవలింగ్ ఫీజును తొలగించామని, ఇప్పుడు ఆన్‌లైన్ ప్రకటనలపై పడుతున్న 6 శాతం డిజిటల్ ట్యాక్స్‌నూ ఎత్తివేస్తున్నామని గొప్పగా చెప్పుకొచ్చారు. తద్వారా మన చట్ట సభల నుంచే అమెరికాను మెప్పించే ప్రయత్నం మోదీ సర్కారు చేసేసింది.

ట్రంప్ భేటీలోనే..

గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2030కల్లా ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అయితే మేము ప్రతీకార సుంకాలకు దిగితే భారత్‌పైనా ఆ ప్రభావం ఉంటుందని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో మోదీ.. వచ్చీరాగానే కొన్నింటిపై సుంకాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుని కోతలు పెట్టారు.

నిపుణుల మాటేంటి?

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు 60 నుంచి 70 శాతం తగ్గుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. అలాంటప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అక్కడి ప్రజానీకానికే ఇబ్బందని అంటున్నారు. ఇక అమెరికా ప్రయోజనాల కోసం మన ఆదాయాన్ని వదులుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని అంటున్నావారూ ఉన్నారు. ఐటీ, ఆటో, స్టీల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు వచ్చిన ఇబ్బందేమీ లేదని, ప్రపంచ దేశాలు అమెరికాతో ఎలా వ్యవహరిస్తున్నాయో.. అలాగే భారత్ కూడా ఉండాలని సూచిస్తున్నారు.

డిపాజిట్లపై వడ్డీ కోత!

న్యూఢిల్లీ, మార్చి 26: బ్యాంకులు డిపాజిట్లపై వడ్డీరేట్లలో కోత పెట్టడానికి రెడీ అవుతున్నాయి. వచ్చే నెల తొలి నుంచి ఈ రేట్లకు సంబంధించి నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్న పలు బ్యాంకులు.. మరోవైపు, డిపాజిట్లపై కూడా రేట్లలో మార్పులు చేయబోతున్నాయి. గత నెలలో రిజర్వు బ్యాంక్ రెపోరేటును పావు శాతం తగ్గించినప్పటికీ ఈ ప్రయోజనాన్ని ప్రధాన బ్యాంకులు ఖాతాదారులు బదిలీచేయలేదు.

అమెజాన్ గోదాంలో బీఐఎస్ తనిఖీలు

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): అమెజాన్ గోదాంలో మంగళవారం బీఐఎస్ హైదరాబాద్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో బీఐఎస్ ధ్రువీకరణ లేని పలు రకాల గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను సీజ్ చేశారు. వాటిలో 150 స్మార్ట్‌వాచ్‌లు, 15 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 30 సీసీటీవీ కెమెరాలు, 16 మిక్సర్లు, 10 ప్రెజర్ కుక్కర్లు, 1,937 స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిళ్లు, 326 వైర్‌లెస్ ఇయర్ బడ్స్, 170 మొబైల్ చార్జర్లు, 90 ఆట బొమ్మలు, ఇతర గృహోపకరణాలు ఉన్నాయి. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ సిటీలోని 'అమెజాన్' గోదాంలో జరిగిన ఈ సోదాల్లో దాదాపు రూ.50 లక్షల విలువైన 2,783 నాసిరకం ఉత్పత్తులను గుర్తించామని, దీనిపై కేసు నమోదు చేస్తామని అధికారులు వెల్లడించారు.

దేవి
70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

రాజధాని డీలక్స్ - బిల్‌సుభ్‌నగర్
11.00,2.00,6.00,9.00

SVC శివశక్తి ఎ/సి - కాప్రా
11.15,2.30,6.00,9.30

PVR ఆర్.కె - బంజారాహిల్స్
10.30,1.35,4.40,7.45,10.50

PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
10.30,1.35,4.40,7.45,10.50

PVR ఇనిఆర్బిమాల్ - మాదాపూర్
10.10,1.15,4.20,7.25,10.30

PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
10.00,10.40,1.45,4.50,
7.05,7.55,10.10,11.00

PVR గచ్చిబౌలి - పంజాగుట్ట
10.20,1.25,4.30,7.35,10.40

PVR పివిఆర్ - ఎర్రమంజిల్
10.00,1.05,4.10,7.15,10.20

PVR పివిఆర్ - మూసారంబాగ్
10.10,1.15,4.20,7.25,10.30

PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
10.00,1.05,4.10,7.15,10.20

PVR ఐకాన్ - హైటెక్ సిటీ
10.40,1.45,4.50,7.55,11.00

PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
10.10,1.15,4.20,7.25,10.30

PVR PRISM మాల్ - గచ్చిబౌలి
10.30,1.35,4.40,7.45,10.50

Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
10.30,1.35,4.40,7.45,10.50

Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
10.30,1.35,4.40,7.45,10.50

Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
10.00,1.05,4.10,7.15,10.20

Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
10.30,1.35,4.40,7.45,10.50

Cinepolis సుధ ఎ/సి - శాలిబండ
11.00,2.05,5.10,8.15,11.20

Cinepolis టివిఆర్ - కొంపల్లి 12.00
1.00,4.05,6.25,7.10,9.30,10.15

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00,1.05,4.10,7.15,7.45,10.20

INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి
10.00,1.05,2.10,4.10,
7.15,7.45,10.20,10.50

INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
10.10,1.15,4.20,7.30,10.40

INOX పత్నవెన్నెస్ మాల్ - కూకట్‌పల్లి
10.30,1.30,4.30,7.15,7.45,10.50

INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
10.40,1.00,1.45,4.50,7.50,10.50

మిరజ్ పివిఆర్ - బిల్‌సుభ్‌నగర్
10.40,1.45,4.50,7.55,11.00

మిరజ్ పివిఆర్ - ఐడిఏఎల్
10.40,1.45,4.50,7.55,11.00

మిరజ్ పివిఆర్ - చందానగర్
10.40,1.45,4.50,7.55,11.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
10.30,1.35,4.40,7.45,10.50

లక్ష్మీవరపేంహా - మియాపూర్
10.30,1.35,4.40,7.45,10.50

AMB ఎఎంబర్ - మౌలాలి
10.00,1.00,4.00,7.00,11.00

ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
10.40,1.35,4.30,7.25,10.20

ASIAN పివి స్క్వేర్ - ఉప్పల్
10.40,1.35,4.30,7.25,10.20

ఎం.జె.ఆర్ - నారపల్లి
10.40,1.35,4.30,7.25,10.20

GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
1.45,4.45,7.45,10.45

అపర్ణ పివిమాస్ - నల్లగండ్ల
11.10,2.05,5.00,7.55,10.50

ASIAN దివ్యశ్రీ-రాధిక - కాప్రా
10.45,1.45,4.40,7.35,10.30

పివిఆర్ ప్లాజా ఎ/సి - కొంపల్లి
10.40,1.35,4.30,7.25,10.20

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
10.00,1.00,4.20,7.15,10.30

ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
10.35,1.05,4.30,7.20,10.30

విజయలక్ష్మీ - ఎల్‌జినగర్
11.10,2.00,4.30,7.30,10.30

టివోలి - సికింద్రాబాద్
11.00,1.50,4.50,7.50,10.50

ASIAN శుభంగం - బిల్‌సుభ్‌నగర్
11.00,2.00,6.00,9.00

లక్ష్మీకర - మూసాపేట్ 9.40M

ఫ్లా కాంప్లెక్స్ - చింతల్
11.15,2.30,6.30,9.30

MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్
10.00,4.00,10.30

MOVIETIME ప్లానిమ్ - గచ్చిబౌలి
10.30,1.30,4.30,7.30,10.30

సినీమూర్ - ఆర్.సి.పురం
10.40,1.35,4.30,7.25,10.20

జెపి ఎ/సి - చందానగర్
10.40,1.35,4.30,7.25,10.20

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

వెంకటరమణభధ్రావతి - కొత్తగూడ 11.15,2.30,6.30

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45

ప్పస్న - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00

శ్రీశక్తి/ఇంద్రవాగేంద్ర - శ్రీశైలం 11.15,2.15,6.30,9.30

తాళ్ళూరి - ఇనిఐఎల్ 11.00,2.00,6.00,9.00

పంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00

పెన్నేవన్ పివిమాస్ - బైరాబాద్ 11.15,2.30,6.15,9.30

శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

వరంగల్ జిల్లా
రాఖిక 70 ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC మూర్తకకాయందిర్ ఎ/సి - మహబూబాబాద్
SVC దేవి ఎ/సి - జనగాం
జయశ్రీ ఎ/సి - నర్సంపేట
భవాని ఎ/సి - కాజీపేట
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయడీలక్స్ ఎ/సి - పరకాల
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
లక్ష్మీ ఎ/సి - మల్లపేడ
తిరుమల ఎ/సి - ములుగు

భువనం జిల్లా
SVC శ్రీతిరుమల - భువనం
SVC పూర్ణ - కొత్తగూడెం
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
వెంకటేశ్వర - పాల్వంచ
పద్మభాస్కర్ - మణుగూర్
కకాండలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట

కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎలశ్రీనివాస - కరీంనగర్
మ్యారైజ్ పివిమాస్ - కరీంనగర్
ఎజెంటర్‌భారత్ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
మమల్ ఎ/సి - సిరిసిల్ల
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్‌ఆర్ ఎ/సి - మంథని
పంగీత ఎ/సి - పెద్దపల్లి
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మీ ఎ/సి - కోరుట్ల
పటరాజ్ - హుజూరాబాద్
మురళి ఎ/సి - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
లలితమహల్ - నిజామాబాద్
ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ బేజుమాల్ - నిజామాబాద్
పివిఆర్ పివిమాస్ - ఆర్మూర్
మి.శాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ

మహబూబాబాద్ జిల్లా
ఎఆర్ పివిమాల్ కాంప్లెక్స్ - మహబూబాబాద్
SVC వెంకటేశ్వర - గద్వాల
రంగ 70 ఎ/సి - వనపర్తి
SVC రామకృష్ణ - షాద్‌నగర్
పనాయంబ -ముక్తిపాడు
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సాయిరామ్ - లచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - వెజా

పల్నాంత జిల్లా
SVC పటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
ఏప్రోమ్ పివిప్లెక్స్ - మిర్యాలగూడ
సమ్య ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విష్ణురామ్ పివిమాస్ - కోదాడ
శ్రీనివాస ఎ/సి - కోదాడ
పసుంధర ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
శ్రీవిజయ ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
ముజుప ఎ/సి - చిట్యాల

అదిలాబాద్ జిల్లా
పటరాజ్ దీలక్స్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహసంద - లక్ష్మిపేట్

మెదక్ జిల్లా
సాయిదత్త 35 ఎ/సి - మెదక్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
పితార 70 ఎ/సి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
పంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి జిల్లా
శైలజ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ళ

రాయచూర్
మురళ్ ఎ/సి - రాయచూర్
పూజిమ ఎ/సి - రాయచూర్
కపకడుర్గ - గంగావతి
కొండాభపంగమేశ్వరి - సింధనూర్

మందమర్రి సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రవికుమార్

నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు

3.15 క్వింటాళ్ల విత్తనాలు స్వాధీనం

మందమర్రి, మార్చి 26 : : మంచిర్యాల జిల్లా మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం మందమర్రి సర్కిల్ కార్యాలయంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ వివరాలు వెల్లడించారు. మూడు రోజుల క్రితం నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నట్టు సమాచారమందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టి ఐదుగురిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడైన నిర్మల్ జిల్లా ఖైంసాకు చెందిన అబ్దుల్ రజాక్‌ను విచారించగా.. పొన్నారం గ్రామానికి చెందిన బొలిశెట్టి జనార్దన్, పట్టణానికి చెందిన కాశిపాక తిరుపతికి నకిలీ విత్తనాలు విక్రయించినట్టు తెలిపాడు. దేవాపూర్, చింతగూడ సమీపంలోని సల్పలవాగులో నకిలీ విత్తనాలు దాచి, వీలున్నప్పుడల్లా రైతులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు ఒప్పుకున్నాడు. నిందితుల వద్ద రూ. 7,87,500 విలువైన 3.15 క్వింటాళ్ల విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.

పాడి రైతుల సంక్షేమానికి పాటుపడాలి

- వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సూచన

హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ) : పాడి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విజయ డెయిరీ యాజమాన్యం పనిచేయాలని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సూచించింది. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన కమిషన్ కార్యాలయంలో విజయడెయిరీ సంస్థపై సమీక్షాసమావేశం నిర్వహించారు. విజయ డెయిరీ కార్యకలాపాలపై త్వరలో కమిషన్ ఒక నిర్దిష్టమైన పాలసీ రూపొందించి ప్రభుత్వానికి ఇవ్వాలని నిర్ణయించింది.

పాడి పశువుల పెంపకంలో సాంకేతికతను ఉపయోగించాలి

- డాక్టర్ శరత్‌చంద్ర

హైదరాబాద్, మార్చి 26 (నమస్తే తెలంగాణ) : పాడి పశువుల పెంపకంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని, శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా రాణించాలని పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. పశువైద్య విస్తరణ విభాగం, పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో పాడి పశువుల రంగంలో ఐసీఆర్, పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన వివిధ ఆవిష్కరణలపై బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు.

కాంగ్రెస్ సర్కార్ జల దోపిడీ

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత మధు

ఇల్లెందు, మార్చి 26 : ఏజెన్సీ ఆదివాసీ గిరిజన ప్రాంతాలకు గోదావరి నీళ్లు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం జల దోపిడీకి పాల్పడుతున్నదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తలాపున గోదావరి జలాలను పెట్టుకొని ఏజెన్సీ ప్రాంతవాసులు తాగు, సాగు నీటికి ఇబ్బంది పడాల్సి వస్తున్నదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఏజెన్సీ ప్రాంతానికి అన్యాయం చేసే విధంగా వ్యవహరిస